## SRR&CVR GOVT. DEGREE COLLEGE (A) VIJAYAWADA
## NATIONAL SERVICE SCHEME (NSS) ACTIVITIES 2021-22

### Cyber Crime Awareness Programme:

Cyber Crime Awareness Programme was conducted by the NSS of SRR&CVR Govt. Degree College, Vijayawada on 10/12/2021. In this programme cyber crime awareness delivered by Mrs. Gowthami, SI, Cyber crime Department, Guntur. She elaborated about how to prevent Cyber crime now days. People should aware on cyber crime. Now a day's cyber crimes are happening more through internet transactions. She has advised to the youth and public one should aware more on cyber crime now a days.

Feed back: Students have more responsibility towards online transactions.Youth and public should aware more on cyber crime now days.

PRINCIPAL
SRR & CVR GOVT. DEGREE COLLEGE
(Autonomus)
Machavaram, VIJAYAWADA - 520 004.


AP
POLICE
Cyber Mithra
9121211100


MINISTRY OF HOME AFFAIRS
National Cyber Crime Reporting Portal
https://cybercrime.gov.in/


CRIMES


CYBER CRIMES
9490492020


ఈనాడు
అమరావతి
విజయవాడ మధ్య
సైబర్ ఉచ్చులో పడొద్దు..!
Date : 10/12/2021 EditionName : ANDHRA PRADESH( AMARAVATI ) PageNo :


సాక్షి
అమరావతి
శుక్రవారం : 10 : డిసెంబర్ : 2021
విజయవాడ సెంట్రల్
9
సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన
Fri, 10 December 2021









ఈనాడు

అమరావతి

శుక్రవారం డిసెంబరు 10, 2021 7

విజయవాడ మధ్య

## సైబర్ ఉచ్చులో పడొద్దు..!

మాచవరం, న్యూస్‌టుడే: అక్రమంగా డబ్బు సంపాదించాలనుకునే నేరగాళ్లు, హ్యాకర్లు సైబర్ నేరాలకు పాల్పడతారని, వారి ఉచ్చులో పడొద్దంటూ సైబర్ క్రైమ్ ఎస్సై వి.గౌతమి సూచించారు. స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, డాన్ బాస్కో నవజీవన్ బాల భవన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఎస్సారార్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, రక్షణ విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. కంప్యూటర్, కంప్యూటర్ నెట్‌వర్క్, నెట్‌వర్క్ డివైజ్‌లే లక్ష్యంగా దాడి/నేరపూరిత చర్యను సైబర్ క్రైమ్ అంటారని చెప్పారు. ఈ దాడులకు గురైనవారు సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ సెల్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. తక్షణమే 155260, 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. మోసపూరిత ఫోన్ కాల్స్, మెసేజ్‌ల ఉచ్చులో పడకుండా ఉండాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్ పలు జాగ్రత్తలు సూచించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సమన్వయకర్త డాక్టర్ జి.నాగార్జున, కె.విజయబాబు, నవజీవన్ బాలభవన్ ప్రోగ్రామ్ మేనేజర్ జి.శేఖర్‌బాబు, జోనల్ సమన్వయకర్తలు జె.ఆంజనేయులు, ఎండీ వసంత, బి.రమేష్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సైబర్ క్రైమ్ ఎస్సై గౌతమి, హాజరైన విద్యార్థులు

Date : 10/12/2021 EditionName : ANDHRA PRADESH( AMARAVATI. ) PageNo :



సాక్షి

అమరావతి

శుక్రవారం । 10 । డిసెంబర్ । 2021

విజయవాడ సెంట్రల్ శుక్రవారం । 10 । డిసెంబర్ । 2021 । అమరావతి 9

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

మధురానగర్(విజయవాడ సెంట్రల్): విద్యార్థులు సైబర్‌క్రైమ్ పట్ల అవగాహన పెంచుకోవటంతో పాటు అప్రమత్తంగా ఉండాలని సైబర్‌క్రైమ్ ఎస్ఐ వి.గౌతమి సూచించారు. మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్, డాన్‌బాస్కో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యాన సైబర్‌క్రైమ్, రక్షణ విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గౌతమి సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతాయి.. నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డిజిటల్ యుగంలో ఆధునిక సాంకేతికతను నేరగాళ్ళు తమ స్వార్థానికి వాడుకుంటున్నారని తెలిపారు. తెలియని సైట్ల జోలికి పోకూడదని సూచించారు. ఈ సందర్భంగా ఆమె ఇటీవల కాలంలో జరిగిన సైబర్ నేరాలు అవి ఏవిధంగా జరిగాయో వివరించారు. సైబర్ నేరాలకు గురయ్యిన బాధితులు సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ సెల్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సైబర్ క్రైమ్ గురించి తెలుసుకోవటం ద్వారా మోసాలకు గురయ్యే ప్రమాదం తగ్గుతుందన్నారు. తమ విద్యార్థులకు ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. నవజీవన్ బాలభవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి.నాగార్జున, జె.విజయబాబు, జి.శేఖర్‌బాబు, బి.రమేష్, ఎండీ వసంత పాల్గొని మాట్లాడారు.

మాట్లాడుతున్న ఎస్ఐ గౌతమి

సాక్షి Fri, 10 December 2021 https://epaper.sakshi.com/c/64872695


AP
POLICE
Cyber Mithra
9121211100


CYBER CRIMES
misean cara
9490492020


CRIMES


MINISTRY OF HOME AFFAIRS
National Cyber Crime Reporting Portal
https://cybercrime.gov.in/

సాక్షి
అమరావతి

శుక్రవారం । 10 । డిసెంబర్ । 2021

విజయవాడ సెంట్రల్ శుక్రవారం । 10 । డిసెంబర్ । 2021 । అమరావతి 9

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

మధురానగర్(విజయవాడ సెంట్రల్):విద్యార్థులు సైబర్‌క్రైమ్ పట్ల అవగాహన పెంచుకోవటంతో పాటు అప్రమత్తంగా ఉండాలని సైబర్‌క్రైమ్ ఎస్‌ఐ వి.గౌతమి సూచించారు. మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్, డాన్‌బాస్కో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యాన సైబర్‌క్రైమ్, రక్షణ విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గౌతమి సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతాయి.. నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డిజిటల్ యుగంలో ఆధునిక సాంకేతికతను నేరగాళ్ళు తమ స్వార్థానికి వాడుకుంటున్నారని తెలిపారు. తెలియని సైట్‌ల జోలికి పోకూడదని సూచించారు. ఈ సందర్భంగా ఆమె ఇటీవల కాలంలో జరిగిన సైబర్ నేరాలు అవి ఏవిధంగా జరిగాయో వివరించారు. సైబర్ నేరాలకు గురయ్యిన బాధితులు సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ సెల్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్య లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సైబర్ క్రైమ్ గురించి తెలుసుకోవటం ద్వారా మోసాలకు గురయ్యే ప్రమాదం తగ్గుతుందన్నారు. తమ విద్యార్థులకు ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. నవజీవన్ బాలభవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి.నాగార్జున, జె.విజయబాబు, జి. శేఖర్‌బాబు, బి.రమేష్, ఎండీ వసంత పాల్గొని మాట్లాడారు.



మాట్లాడుతున్న ఎస్ఐ గౌతమి

సాక్షి అమరావతి Fri, 10 December 2021
https://epaper.sakshi.com/c/64872695

ఈనాడు

అమరావతి

శుక్రవారం డిసెంబరు 10, 2021



# విజయవాడ మధ్య

## సైబర్ ఉచ్చులో పడొద్దు..!

**మాచవరం, న్యూస్‌టుడే** : అక్రమంగా డబ్బు సంపాదించాలనుకునే నేరగాళ్లు, హ్యాకర్లు సైబర్ నేరాలకు పాల్పడతారని, వారి ఉచ్చులో పడొద్దంటూ సైబర్ క్రైమ్ ఎస్సై వి.గౌతమి సూచించారు. స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, డాన్ బాస్కో, నవజీవన్ బాల భవన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఎస్సారార్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, రక్షణ విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. కంప్యూటర్, కంప్యూటర్ నెట్‌వర్క్, నెట్‌వర్క్ డివైజ్‌లే లక్ష్యంగా దాడి/నేరపూరిత చర్యను సైబర్ క్రైమ్ అంటారని చెప్పారు. ఈ దాడులకు గురైనవారు సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ సెల్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. తక్షణమే 155260, 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. మోసపూరిత ఫోన్ కాల్స్, మెసేజ్‌ల ఉచ్చులో పడకుండా ఉండాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్‌లు పలు జాగ్రత్తలు సూచించారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ సమన్వయకర్త డాక్టర్ జి.నాగార్జున, కె.విజయబాబు, నవజీవన్ బాలభవన్ ప్రోగ్రామ్ మేనేజర్ జి.శేఖర్‌బాబు, జోనల్ సమన్వయకర్తలు జె.ఆంజనేయులు, ఎండీ వసంత, బి.రమేష్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న సైబర్ క్రైమ్ ఎస్సై గౌతమి, హాజరైన విద్యార్థులు

Date : 10/12/2021 EditionName : ANDHRA PRADESH( AMARAVATI. ) PageNo :